# శుచి

## కె. వివేకానందమూర్తి

**వహ్రా మెడికల్ కాలేజికి సెలవులిచ్చారు. నాకు ఎనాటమీ పరీక్షలయిపోయాయి. రోజురోజూ శవాల్ని కోసి కోసి, చదివి చదివి బాగా అలిసిపోయాను. సెలవుల్లో సేదదీర్చుకొందుకు ఇంటికి ప్రయాణమయ్యాను.**

మా ఇల్లు గోదావరి తీరంలో ఒక కుగ్రామంలో వుంది. మా వూరిని ఏదో అగ్రహారం అంటారు. నాకు కేవలం అగ్రహారం అనడమే అలవాటు. మా వూరికి వెళ్ళాలంటే రైలు, బస్సు, రెండెడ బండి, కాలినడక అన్నీ అవసరమే. గోదావరి వొడ్డునే ప్రశాంతంగా వుంటుంది. చల్లగా హిల్ స్టేషన్లా వుంటుంది. సరే, అన్ని రకాల ప్రయాణాలూ అధికోత్సాహంతో చేసి మా అగ్రహారం చేరాను.

మా యిల్లు వూరి మొదట్లోనే వుంది. ఇంటికి వెళ్ళేసరికి వీధి అరుగుమీద ఒక వైపు వాలుకుర్చీలో వాలి మా తాతయ్య భాగవతం చదువుకుంటున్నాడు. మరోవైపు మా నాన్న పంచపాత్ర, ఉద్ధరిణి దగ్గర పెట్టుకుని సంధ్యా వందనం లాంటిదేవో చేస్తున్నాడు. నేను చెంగు చెంగున యింట్లోకి ప్రవేశించబోయాను.

"ఆగు !" అన్నాడు మా నాన్న.

తాతయ్య ఏమీ అనలేదుగానీ, తలెత్తి చూశాడు. నేను ఆగిపోయాను.

"ఏరా ! ఈ ఏడు గట్టెక్కావా ?" అనడిగాడు నాన్న.

"ఎక్కాను.' అన్నాను.

"ఏం ప్యాసయ్యావేమిటి ఈ ఏడు ?"

"ఎనాటమీ"

"అంటే?"

"శవాలు."

"శవాలు ప్యాసవడ మేవిట్రా నీ ముఖం? నువ్వేం ప్యాసయ్యావు?"

"నేనే నాన్నా! శవాల పరీక్ష పాసయ్యాను "

"తిన్నగా చెప్పేడు!"

"అంటే ఏడాది పొడుగునా రోజూ కాస్త కాస్త చొప్పున శవాల్నికోసి మనిషి శరీరంలోఏ‌ఁవుంటాయో, ఎలావుంటాయో చదువుతాం. చివర్లో పరీక్ష పెడతారు. అదన్నమాట "

"అంటే రోజూ శవాల్ని ముట్టుకున్నావన్నమాట."

"ఊఁ! మరి డాక్టరంటే వూరికే అవుతారేవిఁటి?"

"అది కాదురా గాడిదా! డాక్టరు ముట్టుకున్నాకే మనుషులు శవాలవుతారు, నీదెక్కడ చదువురా?"

"అదంతే నాన్నా!" లోపలికి పోబోయాను.

"అంతే ఏవిటి? ఆగక్కడ! అయితే రోజూ శవాల్ని తాకేవాడివా?"

"తాకకపోతే ఎలా నాన్నా! డాక్టరెలా అవడం?"

"ఏడ్చినట్టే వుంది. దిక్కుమాలిన డాక్టరీ చదువు. మీ అమ్మపోరు పడలేక చేర్పించాను ఎరక్కపోయి. అయితే కాటికాపరిలా రోజూ శవాల్ని తాకావన్నమాట!"

"ఊఁ"

"ఏవిటి? అన్ని కులాల శవాల్నీ కూడా తాకేవాడివన్నమాట!"

"చచ్చాక కులాలు ఏవిటి నాన్నా బ్రతికుండగానే తేడాలన్నీ-

"నోర్ముయ్ వెధవా ! ముందు ఆ గోదావరిలో స్నానం చేస్తేగానీ యింట్లో అడుగెట్టకు !"

"అదేవిటి నాన్నా ! ఆ శవాలు నాకేమి రెలెటివ్స్ కాదుగా. అదీగాక ఎప్పుడో చచ్చిపోయినవి కూడాను "

"వెధవ్వాగుడు మానేసి. ముందు మునిగొస్తావా లేదా ?" నాన్న లేచాడు.

తాతయ్య ఒక చిరునవ్వు నవ్వి భాగవతంలో మునిగాడు. నేను వెళ్ళి గోదావరిలో మునిగాను.

స్నానంచేసి వచ్చాక మా నాన్న ఏవో మంత్రాలు చదివి, "ఇక అఘోరించు" అన్నాడు. లోపలికివెళ్ళి బట్టలు మార్చుకున్నాను.

మా నాన్న మంత్ర పఠనం అయిపోయినా కూడా, "అంటూ, సొంటూ లేదు వెధవ సంతానం" అంటూ యింకేవో తెలుగుమంత్రాలు చదువుతూనే వున్నాడు. మా అమ్మ వచ్చి నన్ను పలకరించి ఆప్యాయంగా కాఫీ యిచ్చింది. "అమ్మా" అన్నాను. "దాన్ని ముట్టుకోకు. మడిలో వుంది." అని నాన్న మళ్ళీ వెనకనుంచి వురిమాడు.

"అదేవిటి నాన్నా? స్నానం చేశానుగా" అన్నాను.

"ఏడిశావులే! దాని మడివేరు. నానాజాతి శవాలు ముట్టుకున్న మైల ఒక స్నానంతో పోతుందేవిటి?" అన్నాడు.

"అంటే రోజూ తలస్నానం చెయ్యాలా?" అనడిగాను.


"లేకపోతే? -" అన్నాడు గర్జిస్తూ.

"మీరూరుకోండి!" అని మా అమ్మ. "ఆయన ధోరణి అంతేరా. నువ్వు సమాధానం చెప్పకు!" అంది.

"ఇదిగో! నువ్వు అలా అంటే వాడు ఈపాటి మడి కూడా పాటించడు."అంటూ ధోవతి సవరించుకొంటూ నూతి దగ్గరికి వెళ్ళిపోయాడు.

నాన్న సంగతి నా చిన్నతనం నుంచీ చూస్తున్నాను. కాని ఎప్పుడూ పట్టించుకోలేదు ఈ మధ్యనే నాకు వయసు పెరుగుతున్నాద్దీ, నాలో భావ సంచలనం చెలరేగుతోంది.

అరుగుమీదికి వెళ్ళి తాతయ్యని పలకరించాను. "తాతయ్యా ! రాగానే నాన్న



గొదవలోపడి నిన్న పలకరించనేలేదు" అన్నాను.

"మామూలే కదురా!" అన్నాడు నవ్వుతూ తాతయ్య.

"నీ ఆరోగ్యం ఎలా వుంది తాతయ్యా" అడిగాను.

"ఇదుగో, యిలాగే భాగవత కాలక్షేపం చేస్తూ ఆ రోజుకోసం ఎదురు చూస్తున్నాను. నువ్వు ఆ డాక్టరీశాస్త్రం ప్యాసై వస్తే ఏ బాధా లేకుండా హాయిగా శాశ్వత నిద్రపోతాను" అన్నాడు.

"అదేవిటి తాతయ్యా అలాగంటావ్! నువ్వు నా మొదటి పేషెంటు కావడానికి నువ్వొప్పుకున్నా నేనొప్పుకోను' అన్నాను.

తాతయ్య నవ్వాడు.

"అవునుగాని తాతయ్యా! ఇదివరకు నాన్నని స్నానాలు చెయ్యమని నువ్వు కూడా యిలాగే సతాయించేవాడివా?"

"లేదురా అబ్బీ! అదంతా వాడి తాత పోలిక. నీది నీ తాత పోలిక" అని ప్రేమగా నా బుగ్గ మీద నొక్కాడు. నేను సిగుతో వొంకర్లు తిరిగిపోయాను. యిందాక గోదావరి స్నానంలో చలికి వొంకర్లు తిరిగిపోయినట్లు.

కాస్సేపయ్యాక మా అమ్మ అందర్నీ

భోజనాలకి పిలిచింది తాతయ్య, నాన్న. నేను భోజనాలకి కూర్చున్నాం. నేను అన్నం ముట్టుకోబోతుంటే, "ఆగు!" అన్నాడు నాన్న. ప్రశ్నార్థకంగా చూశాను. ఆయన అన్నం చల్లారిపోయేదాకా మంత్రాలు చదివాడు. ఎందుకేనా మంచిదని నాన్న అన్నం తాకేదాకా, నేను అన్నం తాకలేను. ఆయన అన్నం రుచి చూశాక, నేనుకూడా చూడబోయాను.

మళ్ళీ "ఆగు" అని అరిచాడు నాన్న.

"ఏం?" అన్నాను.

"జంధ్యమేదిరా వెధవా?" అనడిగాడు.

ధానం దొరకని ప్రశ్నల్తో కుస్తీ పడుతుండగానే కిటికీలోంచి గోదావరి గాలి నాకు పగటి జోలపాడి నిద్రబుచ్చింది.

ఆ సాయంత్రం నేను అరుగుమీద కూర్చుండగా మా తోటలో పాలేరు పోలిగాడు పాలు తీసుకువచ్చాడు. నన్ను చూడగానే, "బాబెప్పుడొచ్చారండీ!" అని పలకరించాడు. "ఉదయం" అన్నా - "బాగున్నావా?" అని అడిగాను.

"ఏదో ఇలాగే బాబూ!" అన్నాడు వినయంగా నవ్వుతూ. కాసేపాగి, "బాబూ! తమరు డాక్ట్రీ ఎప్పుడైపోతారు బాబూ!" అనడిగాడు.

"ఇంకా మూడేళ్ళుంది" అన్నాను

"చెయ్యకపోతే గడపలో కాలెట్టకు! రాత్రి పిండా వాడు వాడిగుడిసెలోనే తిను. వర్ణసంకరం గాడిదా!" అన్నాడు నాన్న.

"నాన్నతో ఎందుకురా గొడవ? ఆ స్నానమేదో చేసెయ్యి" అన్నాడు తాతయ్య

"చేసెయ్యండి బాబూ!" అన్నాడు పోలిగాడుకూడా.

"నాకు జలుబు చేస్తుంది" అన్నాను.

"నెలనెలా మనియార్డరు కట్టడం మానేస్తే జలుబూ గిలుబూ వదిలిపోతుంది పీనుక్కి" అన్నాడు నాన్న.

చేసేదిలేక లోపలికి కదిలాను.

పోలిగాడు తెచ్చిన పాలకి మైలలేదు. వాడి కష్టానికి మైలలేదు. తాకిన పాపానికి



నేను ఛాతీ తడుముకుని, "తెగిపోయినట్టుంది" అన్నాను.

"తెగిపోయిందికాదు, పెరిగిపోయింది అనాలి. అపభ్రంశాలూ వీడూను. అసలది తెగిపోడంకాదు ఏ శవం వెళ్ళినో తగిలించి వచ్చి వుంటాడు. ఛీ!" అన్నాడు.

"అన్నం తినకుండానే" అన్నాను.

"మరి?"- అని గుడ్లురిమాడు. లేచాను. ఆయన లోపలికివెళ్ళి ఒక కొత్త జంధ్యం తెచ్చాడు. నన్ను నూతి దగ్గరికి తోలుకుపోయి రెండు బకెట్ల నీళ్ళు నా నెత్తిమీద దిమ్మరించాడు. ఒళ్ళు తుడుచుకోకున్నాడు తర్వాత జంధ్యం నా మెళ్ళో వేసి రకరకాల మంత్రాలు చదివిగాని మళ్ళీ భోజనానికి వొదల్లేదు. బ్రతుకు జీవుడా అనుకుంటూ భోంచేశాను.

భోంచేసి పక్కమీదికి వాలాక నాలో రకరకాల ఆలోచనలు రేకెత్తాయి. అసలేవిటి కర్మకాండ? ఎందుకీ కర్మకాండ? నా వ్యక్తి స్వాతంత్ర్యంమీద నాన్నకీ జులుం ఏవిటి? మనిషి చచ్చినా చావని ఈ మూఢాచారాలు, కులతత్వం నమసిపోయే దెప్పుడు? ఈ నవ్వుడిలోని మూర్ఖత్వానికి చరమదినం ఏనాడు? యిలా అర్థం, సమా

ఫోను చూడగానె నెంబర్లు గుర్తొచ్చినట్టు, డాక్టర్ని చూడగానే చాలామంది రోగాలు గుర్తొస్తాయి.

"బాబూ! పొద్దుటినుంచీ ఒకటే నలపరం బాబూ!" అన్నాడు పోలిగాడు.

"జ్వరమా? ఏదీ చూడనీ!" అని బాగా అనుభవమున్న డాక్టరులాగా వాడి చెయ్యి పట్టుకుని పల్సు చూసి, "ఏం ఫర్వాలేదు ఏ పీసీ వేసుకో" అన్నాను.

"అదేం పీసీ బాబూ?" అనడిగాడు.

అంతే వెనకనుంచి నాన్న తగులుకున్నాడు.

'అప్రాచ్యుడా! వాడిచెయ్యట్టుకుంటావా? నడు! లోపలికి తగులడి బట్టలువిప్పకుండా అలాగే స్నానం చెయ్యి!" అన్నాడు.

"అదేవిటి నాన్నా! జ్వరం చూశానంతే."

"నా మొహం చూశావ్‌గానీ, వెళ్ళి చెప్పినట్టు చెయ్యి! ఏరా పోలిగా! వాడికి బుద్ధిలేకపోతే నీకెనా లేమా! అసుంటా వుండొద్దూ." అని వాడిమీదకూడా పడ్డాడు.

నాకు కోపం వచ్చింది. "నేనెందుకు స్నానం చెయ్యాలి? చెయ్యను. వాడూ మనిషే" అని మొరాయించాను.

నాకెందుకో మరి?

నా కెందుకో ఈసారి యింటి వాతావరణం బాగులేదు. వెళ్ళిపోదామని వుంది. ఆమాటే అమ్మతో అన్నాను. కానీ అమ్మ వొప్పుకోలేదు. "ఏడాదికోసారి వస్తావు. నాలుగు రోజులుండిపొమ్మంది. నాన్నని పట్టించుకోవద్దంది. ఎలాగో అమ్మకోసం సరిపెట్టుకుని వుండిపోయాను.

కానీ మర్నాడు ప్రయాణం తప్పలేదు. నాకేకాదు- యింట్లో అందరికీ. అనుకోకుండా తాతయ్యకి చక్కెరవ్యాధి ముంచుకొచ్చింది. ఆయ నసలే మందుల వాడకం నిర్లక్ష్యం చేస్తాడు.

అందరం కదిలాం. తాతయ్యని దగ్గర పట్నంలో గవర్నమెంటు హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేశాం. నాలుగు రోజులు బాధపడ్డాడు. ఆఖరికి కోమాలోనే పోయాడు. తాతయ్యకి నేనంటే చాలా యిష్టం. ఏడిచాను. చాలా బెంగపడిపోయాను. ఇంట్లో నాకు అండగా నిలిచె నైతికాధారం కరువైపోయింది. అమ్మకూడా చాలాబాధపడింది. నాన్నమాత్రం నిర్లిప్తంగా "వయసైపోయింది" అనేసి సరిపెట్టుకున్నాడు.

నేను తాతయ్య శవాన్ని అగ్రహారం


నెలకు రు. 1000/-లు
సంపాదించండి
ఫొటోగ్రఫీ రు. 6/-; ఎలక్ట్రిక్ గైడ్ రు. 10/-: ట్రాన్సిస్టర్ రేడియో గైడ్ రు. 10/- రేడియో గైడ్ రు. 10/-: వివాహపు జీవితం 100 బొమ్మలతో రు. 7/-: మెడికల్ సెక్స్ గైడ్ 88 బొమ్మలతో రు. 10/-: టైలరింగ్ & కటింగ్ రు. 7/-: 300 కుటీర పరిశ్రమ గైడు రు. 15/-: 350 ఎంబ్రాయిడరీ డిజైన్లు రు. 8/-
ప్రతి ఒక్కటి పోస్టేజి 1.50.
ILFA BOOK DEPOT,
ALIGARH-25

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి ... బొగ రోడ, మద్రాసు-17

దేవి పిల్సు
REGD.
వాడండి ముఖ్యంగా అలసినవైన.
క్రమముగా కాక పోయిన బాధతో కూడిన,
లేక ఆగిపోయిన బహిష్టుకు
SEALED PACKING 12 & 10 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs: SEENU & CO. MADRAS-21

మన్నికకు ప్రసిద్ధిచెందినవి!
అశోకా పెన్స్ & బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారు చేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)




తీసుకువెళ్ళే ప్రయత్నాలు చేశాను. కానీ నాన్న వల్లకాదన్నాడు. ఇక వల్లకాదే తాతయ్య యిల్లన్నాడు నాకు చాలా కోపం వచ్చింది. నాన్నని నిలేసి అడిగాను—

"నీ కన్నతండ్రికి అంత్యక్రియలు చెయ్యవా నాన్నా?" అని.

"అన్ని ఆచారాలు మంటగలిపేవాడికి నీకు అంత్యక్రియలు కావలిసొచ్చాయా? ఏమైనాసరే శవాన్ని అగ్రహారం తీసుకురావడానికి వీల్లేదు క్రిమో. కర్మ అక్కడే చేస్తాను" అన్నాడు.

"ఎం ఏ మిట్రా? హాస్పిటలో. అంతా శవాన్ని తాకారు. శవం మైలపడి పోయింది."

"శవానికి మడి, మైల ఏవిటి నాన్నా?"

"ఒరే నీకు తెలియదు నువ్వు నోర్మూయ్యి! అగ్రహారంలో నేను మళ్ళీ తలెత్తుకు తిరగాలా?" అంటూ నన్ను కాదని తాతయ్య మృతదేహాన్ని సరాసరి స్మశానానికి తరలించుకుపోయాడు నాన్న. అక్కడే ఏదో కర్మకాండచేసి శవదహనం చేశాడు కానీ శవాన్ని మాత్రం తాతయ్య ఆఖరి వూపిరి తర్వాత తాకనే లేదు

అంతా అయ్యాక అమ్మా, నేనూ, నాన్నా - ముగురం యింటికి వచ్చేశాం.

నా గుండెల్ని ఎవరో పిండుతున్నట్టుగా వుంది నాన్న నా కంటికి క్రూరమైన ఛాందస రాక్షసుడిగా కనిపిస్తున్నాడు తాతయ్య మరణం కంటే నాన్న తరహా నన్నెంతో కలవరపరచింది.

రెండు రోజుల తర్వాత అమ్మ దగ్గర సెలవు తీసుకొని మళ్ళీ నేను వెనక్కి ప్రయాణమయ్యాను.

ఆ తర్వాత అమ్మ ఎన్నిసార్లు రమ్మని రాసినా నేను మా యింటికి పోలేదు. అమ్మే నన్ను అప్పుడప్పుడు చూడ్డానికి వచ్చేది.

నేను ఫైనలియరు చదువుతుండగా ఒక రోజు టెలిగ్రామ్ వస్తే యింటికి వెళ్లాను తప్పనిసరిగా.

నాన్న చివరి వూపిరి తీసుకుంటున్నాడు. అంత అశక్తతలో కూడా స్నానం చెయ్యకుండా తనను తాకవద్దని సౌంజ్ఞలతో ప్రకటించాడు.

నా కళ్ళముందే పోయాడు.

జన్మలో ఎప్పుడూ ఆయన ముఖం చూడకూడదనుకున్నాను. కానీ అమ్మ ఆక్రోశం నన్ను లాక్కొచ్చింది. అమ్మ ఏడుపు చూడలేకపోయాను. నాన్నకి దహన క్రియలు జరిపాను.

అంతా అయిపోయింది అప్పుడు నేను ఒకణ్ణే గోదావరికి వెళ్ళి శుభ్రంగా స్నానం చేసి వచ్చాను.

"పొద్దుటి నుంచీ స్నానాలే అంతా అయిపోయాక మళ్ళీ యిప్పుడెందుకురా స్నానం?" అని విచారంగానే అడిగింది అమ్మ.

"నాన్న శవాన్ని తాకినందుకు" అని కసిదీరా చెప్పి లోపలికి నడిచాను. నా వెనుక అమ్మ ఏమనుకుందో నేను ఆలోచించదల్చుకోలేదు ★

